క్లుప్తంగా

నేడు ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

కందుకూరు: మండల కేంద్రంలో సోమవారం పీఏసీఎస్ కార్యాలయం వద్ద వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ డి.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు పీఏసీఎస్ సీఈఓ యాదగిరిరెడ్డి ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10.30 గంటలకు కార్యక్రమం ప్రారంభమవుతుందని, సభ్యులతో పాటు రైతులు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

మన్‌కీ బాత్ వీక్షించిన బీజేపీ నేతలు



హుడాకాంప్లెక్స్: బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ కౌన్సిలర్ స్వరూపగౌడ్ నివాసంలో ఆదివారం ప్రధాన మంత్రి మోదీ మన్‌కీ బాత్ కార్యక్రమం వీక్షించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు అరుట్ల సురేష్‌కుమార్, డివిజన్ మాజీ అధ్యక్షుడు సిద్ధుముదిరాజ్, జంగయ్యముదిరాజ్ రాష్ట్ర దళిత మోర్చా అధికార ప్రతినిధి ప్రకాశ్, బీజేవైఎం రాష్ట్ర నాయకుడు రంజిత్‌కుమార్, డివిజన్ నాయకులు శ్యామ్, నవీన్, త్రివేది, శ్వేత, ప్రేమ్‌యాదవ్, శివగౌడ్ పాల్గొన్నారు.

ఘనంగా అమావాస్య హోమం



భక్తులకు ప్రవచనాలు చేస్తున్న గురూజీ అనిల్‌కుమార్‌జోషి

కందుకూరు: మండలంలోని పులిమామిడి పరిధిలోని శ్రీనిఖిల్ చేతనా కేంద్రంలో అమావాస్యను పురస్కరించుకొని ఆదివారం బ్రహ్మశ్రీ గురూజీ అనిల్‌కుమార్‌జోషి ఆధ్వర్యంలో ఘనంగా హోమం నిర్వహించారు. హోమం అనంతరం పూర్ణాహుతి చేశారు. ఈ సందర్భంగా గురూజీ భక్తులకు ప్రవచనాలు చేశారు. ప్రతి ఒక్కరూ నిత్యం కొంత సమయాన్ని భగవంతుడి సేవలో గడపాలన్నారు. నిష్ఠతో భగవంతుడి సాధన చేస్తే అసాధ్యాన్ని సైతం సుసాధ్యం చేసుకోవచ్చన్నారు. అనంతరం భక్తులకు గురూజీ ఆశీర్వాదాలతో పాటు అన్న ప్రసాదం అందించారు. ఆయా కార్యక్రమాల్లో వివిధ ప్రాంతాల నుంచి భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చర్యలు

ఇన్‌స్పెక్టర్ నాగరాజు



యువతకు కౌన్సెలింగ్ ఇస్తున్న ఇన్‌స్పెక్టర్ నాగరాజు

మీర్‌పేట: జన్మదిన వేడుకలు, ఇతర కారణాలతో రాత్రి వేళల్లో రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని మీర్‌పేట ఇన్‌స్పెక్టర్ నాగరాజు హెచ్చరించారు. రాచకొండ పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం అర్ధరాత్రి 1 గంట నుంచి 3 గంటల వరకు నందనవనం, ఆర్ఎన్‌రెడ్డినగర్, భూపేష్‌గుప్తానగర్, టీకేఆర్ కళాశాల ప్రాంతాల్లో ఆపరేషన్ చబూత్రా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ మాట్లాడుతూ.. రోడ్లపై తిరుగుతున్న 113 మంది యువకులను అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇవ్వడంతో పాటు రాత్రివేళల్లో తిరగడంతో జరిగే నష్టాలు, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. దీంతో పాటు బాక్స్ క్రికెట్ గ్రౌండ్స్ వద్ద ఆడుకునే యువత కాలనీవాసులకు అసౌకర్యం కలిగించొద్దని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఐలు చంద్రశేఖర్, రాజశేఖర్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే లక్ష్యం

ఆమనగల్లు: ప్రజల సంక్షేమమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ఆదివారం ఆయన నగరంలోని తన నివాసంలో పలువురు బాధితులకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమెల్యే మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తోందన్నారు. పారదర్శక పాలన అందించేందుకు ప్రభుత్వం అనేక సంస్కరణలను తీసుకువచ్చిందని చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి సాహసోపేత నిర్ణయాలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు అయిల శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.



మహేశ్వరం: సిరిగిరిపురం నుంచి సభకు తరలివెళ్తున్న నాయకులు



మహేశ్వరం: సభా వేదిక వద్ద దబిల్‌గూడ నాయకులు, కార్యకర్తలు

గులాబీ సంబురం

- రజతోత్సవ సభకు భారీగా తరలిన బీఆర్ఎస్ శ్రేణులు
- గ్రామాల్లో పార్టీ జెండాలు ఆవిష్కరించిన నేతలు

మహేశ్వరం: వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు మహేశ్వరం మండలం నుంచి వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు ఆదివారం భారీగా తరలివెళ్లారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు 100 కార్లు, 12 ఆర్టీసీ బస్సుల్లో సభకు తరలివెళ్లారు. మన్సాన్‌పల్లి చౌరస్తా, మహేశ్వరం గేటు, తుక్కుగూడ ఔటర్ రింగ్ రోడ్డుపై నుంచి వాహనాలు ప్రారంభమయ్యాయి. తరలివెళ్లిన వారిలో పీఏసీఎస్ అధ్యక్షుడు పాండుయాదవ్, వైస్ చైర్మన్ దేవరంపల్లి వెంకటేశ్వరరెడ్డి, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు దయ్యాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు హన్మగళ్ల చంద్రయ్య, కర్రోళ్ల చంద్రయ్య, మునగపాటి నవీన్, సామ జానరెడ్డి, తొంట రవీందర్, ఆంజనేయులు, గంట వెంకట్‌రెడ్డి, వీరానాయక్, దేవులనాయక్, రమేశ్, జగన్, స్లీవారెడ్డి, థామస్‌రెడ్డి, పాండు, నర్సింహాగౌడ్, రాఘవేందర్‌గౌడ్, కరుణాకర్, రాఘవేందర్, సంతోష్‌గౌడ్, రాయప్ప, నర్సింగ్, మంత్రి రాజేశ్, లింగం ముదిరాజ్, రాజునాయక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ్‌కాలనీ నుంచి..

పహాడీషరీఫ్: వరంగల్‌లో సభకు జల్‌పల్లి శ్రీరామ్‌కాలనీ నుంచి బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపల్ యువజన విభాగం కార్యనిర్వాహక అధ్యక్షుడు యంజాల అర్జున్ ఆధ్వర్యంలో నాయకులు తరలివెళ్లారు. మొదట జెండాను ఆవిష్కరించి, అనంతరం వరంగల్ సభకు తరలివెళ్లారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరెడ్డి కృష్ణారెడ్డి, మాజీ కౌన్సిలర్ పల్లపు శంకర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జల్‌పల్లి కమాన్ వద్ద..

బీఆర్ఎస్ జల్‌పల్లి మున్సిపల్ కార్యనిర్వాహక అధ్యక్షుడు షర్ఫొద్దీన్ హామెద్ ఆధ్వర్యంలో జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మే రాజ్ ఖాన్, నాయకులు అలీ మన్సూరీ, బర్కత్ అలీ ,బదర్ అలీ, కరీం, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

లెనిన్‌నగర్‌లో..

మీర్‌పేట: మీర్‌పేట లెనిన్‌నగర్‌లోని పార్టీ కార్యాలయం వద్ద మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు తరలివెళ్లారు. ఎమ్మెల్యే వెంట నాయకులు కామేశ్‌రెడ్డి, దిండు భూపేశ్‌గౌడ్, జెటావత్ శ్రీనునాయక్, అర్కల భూపాల్‌రెడ్డి, బొక్క రాజేందర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

కందుకూరు: బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దాసర్లపల్లి తండాలో బీఆర్ఎస్ నాయకుడు రమావత్ రవినాయక్ ఆధ్వర్యంలో ఆదివారం పార్టీ జెండా ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జె.బద్రీ, ఎన్.సిత్యా, జె.శ్రీను, జె.రాజు, జె.పాండు, రవీంద్ర, వి.వెంకటేశ్, జె.రమేశ్, జె.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



పహాడీషరీఫ్: జల్‌పల్లి కమాన్ వద్ద జెండా ఆవిష్కరణలో నాయకులు



పహాడీషరీఫ్: శ్రీరామ్‌కాలనీలో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు



తుక్కుగూడ: తుక్కుగూడ నుంచి తరలివెళ్తున్న బీఆర్ఎస్ శ్రేణులు



కందుకూరులో..

ఉగ్రవాదుల దాడిని నిరసిస్తూ ర్యాలీ

బడంగ్‌పేట్: ఉగ్రవాదులను కూకటివేళ్లతో అణిచివేయాలని, దేశ ప్రజలంతా కులమతాలను పక్కకు పెట్టి ఏకమై ముష్కరులను అంతమొందించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం రాత్రి గడ్డిఅన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట చౌరస్తా నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు కాంగ్రెస్ నాయకులు నల్లబ్యాడ్జీలు ధరించి కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బాలాపూర్ పరిసరాల్లో అక్రమంగా ప్రవేశించిన రోహింగ్యాలు ఎక్కువై వినాశనానికి దారి తీస్తున్నారన్నారు. కాశ్మీర్‌లోని పహల్గాంలో అమాయక ప్రజలను చంపిన ఉగ్రవాదులను ఏరిపారేసి వారికి సహకరిస్తున్న పాకిస్థానీయుల భరతం పట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ చిగురింత నర్సింహారెడ్డి, టీపీసీసీ కార్యదర్శులు వంగేటి ప్రభాకర్‌రెడ్డి, ఎల్మేటి అమరేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, మాజీ సర్పంచ్ బొర్ర జగన్‌రెడ్డి, సుమన్‌యాదవ్, శ్రీధర్, ప్రతాప్‌రెడ్డి, గట్టు బాలకృష్ణ, విజయ్‌కుమార్, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



బడంగ్‌పేట్‌లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

అర్ధరాత్రి సంచరిస్తే చర్యలు తప్పవు



కౌన్సెలింగ్ ఇస్తున్న వనస్థలిపురం పోలీసులు

హస్తినాపురం: నేర నివారణ చర్యలో భాగంగా వనస్థలిపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో అర్ధరాత్రి దాటిన సమయంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వారి వివరాలను సేకరించారు. సుమారు 40 మందిని వారి తల్లిదండ్రుల సమక్షంలో పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇకపై అర్ధరాత్రి తిరగకుండా ఉండాలని మళ్లీ పోలీసులకు పట్టుబడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీఐ రాజేష్, అడ్మిన్ ఎస్సై గిరీష్‌కుమార్ పాల్గొన్నారు.

రక్తదానం ప్రాణదానంతో సమానం



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ గోరటి వెంకన్న

వనస్థలిపురం: రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎమ్మెల్సీ గోరటి వెంకన్న అన్నారు. సామాజిక కార్యకర్త చేపూరి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం బీఎన్‌రెడ్డి నగర్ వైదేహినగర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. నెలలో మూడు రక్తదాన శిబిరాలు నిర్వహించిన శంకర్‌ను అభినందించారు. వనస్థలిపురం ఏసీపీ కాశిరెడ్డి మాట్లాడుతూ.. అన్ని దానాల కన్న రక్తదానం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో డా. కోటీశ్వర్‌రావు, కాలనీవాసులు రాంచందర్‌గౌడ్, సునీత, బాలరాజు, నాగేశ్వర్‌రావు, శ్యామ్‌గౌడ్, రాజు, శ్రీనివాసచారి, విజయ్ పాల్గొన్నారు.

రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయం



ఇబ్రహీంపట్నం: సంవిధాన్ ర్యాలీలో కాంగ్రెస్ నేత అభిషేక్‌రెడ్డి

- సంఘటితంగా హక్కులను కాపాడుకుందాం
- కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: రాజ్యాంగ పరిరక్షణే ధ్యేయంగా ప్రజలంతా ఏకమై తమ హక్కులను కాపాడుకోవాలని కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ ఉపాధ్యక్షుడు మంఖాల దాసు ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ ర్యాలీని ఇబ్రహీంపట్నం, తుర్కగూడ, చర్లపటేల్‌గూడ గ్రామాల్లో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేక్‌రెడ్డి మాట్లాడుతూ.. రాజ్యాంగంలో అణగారిన బడుగు, బలహీన, దళిత, గిరిజనులకు రిజర్వేషన్లను, విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో సమాన హక్కులు, వాటాలను పొందుపరిచారన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని ఇందిరాగాంధీ తీసుకువచ్చిందని గుర్తు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, దెబ్బతీస్తోందని మండిపడ్డారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బీజేపీకి తగిన రీతిలో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ గిరిధర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్‌రెడ్డి, కాంగ్రెస్ నేతలు ఈసీ శేఖర్‌గౌడ్, వెంకటేశ్వర్లు, మహిపాల్, దాసు, శివకుమార్, గులాం అక్బర్, పాండు, రాఘవేందర్, విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను తిప్పికొడుదాం

ఇబ్రహీంపట్నం రూరల్: రాజ్యాంగాన్ని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుటిల యత్నాలను రాష్ట్రం ప్రజలు తిప్పి కొట్టాలని కాంగ్రెస్ నాయకుడు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి అన్నారు. ఆదివారం కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరి రమేశ్ ఆధ్వర్యంలో తులేకలాన్, కప్పపహాడ్‌లో జైబాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమం నిర్వహించారు.

వ్యాపార సముదాయాల

ఆదాయంతోనే దేవాలయాల నిర్వహణ



మాట్లాడుతున్న వివిధ దేవాలయాల ప్రతినిధులు

వనస్థలిపురం: పూర్వకాలంలో దేవాలయాల నిర్వహణకు రాజులు కొంత భూమిని కేటాయించేవారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవు. దూప, దీప, నైవేద్యాలు, పూజారుల జీతాలు, ఇతర నిర్వహణల కోసం ఆలయ ప్రాంగణాల్లో లో దుకాణాలు, కల్యాణ మండపాన్ని నిర్మించి వాటిపై వచ్చే ఆదాయంతోనే దేవాలయాల నిర్వహణ కొనసాగుతుందని వనస్థలిపురం పరిధిలోని ఆయా దేవాలయాల ప్రతినిధులు పేర్కొన్నారు. శుక్రవారం సాక్షిలో ప్రచురితమైన 'దేవాలయాలా.. వ్యాపార సముదాయాలా?' అనే కథనానికి ఆయా దేవాలయాల ప్రతినిధులు స్పందించారు. ఆదిఆరం వనస్థలిపురంలోని శ్రీ లక్ష్మీగణపతి దేవాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు వివరణ ఇచ్చారు. టీటీడీ, యాదగిరిగుట్ట తదితర దేవాలయాలలోనూ నిర్వహణ ఖర్చుల కోసం షాపులను నిర్మించారన్నారు. ఆలయాల ప్రాంగణంలో కొబ్బరికాయలు, పూజ సామగ్రి అమ్మడంతో ఎందరికో ఉపాధి దొరుకుతుందని దేవాలయాలో ఉచిత దర్శనంతో పాటు, ఉచిత భోజన సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. కొందరు కావాలని ఆయా ఆలయాలపై దుష్ప్రచారం చేస్తున్నారని, భక్తులు, దాతలు ఎవరూ వచ్చినా వారికి లెక్కలు చూపించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీగణపతి దేవాలయం చైర్మన్ బుద్దోలు అశోక్‌కుమార్‌గౌడ్, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ కొలిశెట్టి లక్ష్మయ్య, శ్రీ రామాలయం చైర్మన్ టి.లక్ష్మారావు, ఆలయాల ప్రతినిధులు డా.యు.ప్రభాకర్, కంచి కృష్ణమోహన్, మిట్టా రాంమోహన్, ఎల్.బాలేశ్వర్, వట్టం సురేష్, వీరబ్రహ్మాచారి పాల్గొన్నారు.

మురుగునీటి సమస్యకు పరిష్కారం



నాలా పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

చైతన్యపురి: టన్నెలింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తామని ఎల్‌బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. గడ్డిఅన్నారం డివిజన్‌లో పర్యటించిన ఎమ్మెల్యే కాలనీవాసులతో సమావేశం అయ్యారు. అనంతరం టన్నెల్ పనులను పరిశీలించారు. టన్నెల్ నిర్మాణ సమయంలో ఎవరికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. పనులు సాఫీగా జరిగేలా స్థానికులు అధికారులకు సహకారం అందించాలని కోరారు నాలాల్లో పేరుకుపోయిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, కాలనీవాసులు పాల్గొన్నారు.

వయోవృద్ధులకు అండగా ఉండాలి



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

హస్తినాపురం: వయోవృద్ధులకు అండగా ఉండాలని ఎల్‌బీనగర్ ఎస్సై సతీష్ అన్నారు.హస్తినాపురం డివిజన్ పరిధి నార్త్ ఎక్స్‌టెన్షన్ కాలనీలో ఆదివారంవయోవద్ధులను సక్రమంగా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. సీనియర్ సిటిజన్లను జాగ్రత్తగా చూసుకోవాలన్నారు. 70 సంత్సరాలకు పైబడి ఉన్న వారికి ఎవరూ చూసేవారు లేకపోతే తమ పోలీస్ యాప్‌లో వారి పేర్లు నమోదు చేసుకుంటే తాము వారికి సహాయ సహకారాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి వంగూరి చంద్రశేఖర్‌యాదవ్, కాలనీ ప్రతినిధులు బీమిరెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని అవమానిస్తున్న బీజేపీ



ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు

దిల్‌సుఖ్‌నగర్: బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానిస్తూ వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని వాటిని ప్రజలకు వివరించాలని ఆర్‌కేపురం డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పున్న గణేష్‌నేత అన్నారు. ఆదివారం నిర్వహించిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమలో భాగంగా శ్రీ ఖిల్లా మైసమ్మ అమ్మవారి దేవాలయం నుంచి ర్యాలీగా వెళ్లి రాజ్యాంగ ఆవశ్యకతను వివరించారు.ఈ సందర్భంగా గణేష్ నేత మాట్లాడుతూ.. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ అనే కార్యక్రమం, జాతీయ కాంగ్రెస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న గొప్ప కార్యక్రమం అన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి మధుసూదన్ రావు, శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం చైర్మన్ తలాటి రమేష్ నేత, శ్రీ ఖిలా మైసమ్మ అమ్మవారి దేవాలయం చైర్మన్ సురేంద్ర కుమార్, ధర్మకర్తలు బొడ్డుపల్లి మహేందర్, సందీప్, పెద్దవూర సైదులు, పగిళ్ల భూపాల్ రెడ్డి, యాదవరెడ్డి పాల్గొన్నారు.

చలివేంద్రాలు ప్రారంభం



చలివేంద్రం ప్రారంభిస్తున్న నర్సింహగుప్తా

చైతన్యపురి: సాయినగర్ కాలనీ శివాజీ చౌక్‌లో దత్తసాయి సేవా సమితి, విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వేణుగోపాల్‌చారి ఏర్పాటు చేసిన చలివేంద్రం, మజ్జిక పంపిణీ కార్యక్రమాన్ని చైతన్యపురి కార్పొరేటర్ రంగా నర్సింహగుప్తా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో దాహార్తి తీర్చేందుకు చలివేంద్రాలు ఉపయోగపడతాయన్నారు. తాగునీటితో పాటు మజ్జిగ సైతం పంపిణీ చేయటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాలనీ అధ్యక్షుడు లక్ష్మణాచారి, పరంధాములు, ఎల్లారెడ్డి, బుచ్చిరెడ్డి, బీజేపీ నాయకులు నవీన్‌యాదవ్, వినోద్‌యాదవ్, నరేందర్‌రెడ్డి, అంజిబాయ్, రాజు, నవీన్ పాల్గొన్నారు.

న్యూదిల్‌సుఖ్‌నగర్‌లో..

చైతన్యపురి: చలివేంద్రాల ఏర్పాటుకు వివిధ సంస్థలు ముందుకు రావాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీకాంత్ అన్నారు. సిస్టంబోల్ట్ ఐటీ కన్సల్టెంట్ డైరెక్టర్ బత్తుల సుమన్‌గౌడ్ ఆధ్వర్యంలో న్యూదిల్‌సుఖ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. వేసవిలో చలివేంద్రాల ఏర్పాటుతో ఎంతో మందికి దాహార్తిని తీర్చినట్లవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పర్లశివ, రామ్మోహన్, అంజిబాబు, వెంకటేష్, భానుప్రసాద్, రవి, అర్జున్‌సింగ్, భాస్కర్‌గౌడ్, అమూల్యరెడ్డి, భార్గవ్, చింటు, సందీప్ పాల్గొన్నారు.

అమిత్‌షా వ్యాఖ్యలు అహంకారపూరితం

మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ తదితరులు

కందుకూరు: కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని అవమానపరుస్తూ, ప్రజల స్వేచ్ఛకు భంగం కలిగించేలా వ్యవహరిస్తోందని మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ విమర్శించారు. ఆదివారం మండల పరిధిలోని నేదునూరు, బాచుపల్లి గ్రామాల్లో మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్.కృష్ణనాయక్, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ జి.శమంతప్రభాకర్‌రెడ్డి ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌పై కేంద్ర మంత్రి అమిత్‌షా అహంకార పూరిత వ్యాఖ్యలు చేయడం క్షమించరానిదన్నారు. తెలంగాణలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే గత పదేళ్లలో జరగని అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని కొనియాడారు. రానున్న రోజుల్లో ప్రజల సమస్యలను నేరుగా వెళ్లి తెలుసుకొని పరిష్కరించేలా కృషి చేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉన్న రాజ్యాంగాన్ని కూనీ చేసేందుకు సిద్ధమవుతున్న బీజేపీ నాయకత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి పెంటారెడ్డి, సీనియర్ నాయకులు కె.రాణాప్రతాప్ రెడ్డి, అందుగుల సత్యనారాయణ, ఎండీ అఫ్జల్‌బేగ్, ఎస్.పాండు, ఢిల్లీ శ్రీధర్‌ముదిరాజ్, సాద పాండురంగారెడ్డి, ఎస్.అమరేందర్‌రెడ్డి, బి.సురేష్, ఐ.రాకేశ్‌గౌడ్, ఎం.హన్మంత్‌రెడ్డి, బి.భూపాల్‌రెడ్డి, డైరెక్టర్లు పుష్పదర్శన్, కె.విష్ణువర్ధన్‌రెడ్డి, బి.ప్రశాంత్ కుమార్, కె.యుగంధర్‌గౌడ్, ఏ.సురేందర్, నాయకులు ఎ.నర్సింహా, వి.బాబు, ఎస్.అజీజ్, బి.ప్రశాంతి, పాండురంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.